వరుస సంఖ్య...............................

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర
# విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ
# టెండరు ఫారం

టెండరు దారుని లేటెస్టు పాస్ పోర్టు ఫోటో తప్పక అతికించవలెను

టెండరు దారుని పేరు = ....................................................................

తేది = ....................................................................

దరఖాస్తు ఖరీదు = ....................................................................

టు

డైరక్టర్ జనరల్, రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ,
విజయవాడ.

విషయము : టెండరు ఫారం సమర్పించుట - గురించి.

సూచిక : టెండరు నోటిఫికేషన్ నెం.................................................................

-ః-ః-

పైన పేర్కొనిన సూచిక ప్రకారము, ఈ క్రింద తెలిపిన వ్యాపారము చేయు నిమిత్తము టెండరు ఫారంను సమర్పించుచున్నాను. దీనికి సంబంధించి టెండరు ఫారమునకు అనుబంధముగా జతపరచిన అనుబంధం - (ఎ) లో షరతులు మరియు నిబంధనలు అన్నింటిని ఒప్పుకొనుచూ, టెండరు దాఖలు చేయుచున్నాను.

| | | | |
|---|---|---|---|
| 1. | ఆఫీసు పేరు | : | డైరక్టర్ జనరల్, అగ్నిమాపకశాఖ, విజయవాడ. |
| 2. | వ్యాపారము యొక్క పేరు, స్టాల్ నెం. | : | ................................................................ |
| 3. | నెలకు లీజు ఫీజు క్రింద అగ్నిమాపకశాఖకు చెల్లించబోవు పైకము | : | రూ......................అక్షరములలో ........................ ................................................................ |
| 4. | ధరావత్తు పైకమును డి.డి ద్వారా దీనికి జతపరచుచున్నాను. వాటి వివరములు | : | డి.డి నెం...................... రూ.................................... అక్షరములలో............................................... |

నేను, నాకు లీజు ఇచ్చిన తర్వాత కూడ అగ్నిమాపకశాఖ వారు తెలిపిన వ్యాపార షరతులతో వ్రాసుకొను అగ్రిమెంట్‌ను మరియు ఎప్పటికప్పుడు అగ్నిమాపకశాఖవారు కాలానుగుణముగా తెలియజేసే షరతులకు, నిబంధనలకు కూడా బద్ధుడై ఉండెదను.

టెండరు దారు సంతకము

(................................................................................)

పూర్తి పేరు

అడ్రస్సు

తండ్రి పేరు : ..................................................................................

డోరు నెం : .................................................... వీధి పేరు : ....................................................

గ్రామము : .................................................... మండలం : ....................................................

జిల్లా పేరు : .................................................... పిన్ కోడ్ : .......................... సెల్ నెంబరు: ..............................

ల్యాండ్ నెంబరు : .......................................................

హామీదారు (1)

..........................................................................

..........................................................................

..........................................................................

హామిదారు (2)

సంతకము ..........................................................................

పూర్తి పేరు ..........................................................................

పూర్తి అడ్రసు ..........................................................................

<u>గమనిక:</u> స్కెచ్, వ్యాపార షరతులు మరియు నిబంధనలు (అనుబంధం - ఎ) దీనితో జతపర్చటమైనది. షరతులు & నిబంధనలను టెండరుదారుడు విధిగా సంతకము చేసి టెండరు ఫారముతో పాటు దాఖలు చేయవలెను. స్టాల్స్/స్టాల్ నెం./వ్యాపారస్వభావము/ఏరియా ( ఖాళీ) / ప్రతిస్టాలుకు నిర్ణయించిన బయానా రూపాయిలు నకలు ప్రతిని జతపరచడమైనది.

అనుబంధం

(టెండరు ఫారముతో జత చేయ వలెను)

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ, విజయవాడ.

లీజు మంజూరు చేయదలచిన స్టాళ్ళు / షాపులు / సెల్‌ఫోన్ సేల్స్ & సర్వీసింగ్ / కూల్ డ్రింక్స్ / స్వీట్స్ గోడౌన్‌లు మొదలగు వాటికి

**షరతులు మరియు నిబంధనలు :**

1. షాపు స్వభావము : 1) ప్రాథమికంగా ఖాళీ స్థలము కేటాయించబడును. టెండర్ పొందిన వారు వారికి నచ్చిన విధంగా షాపును గ్రౌండ్ ఫ్లోర్ పరిమితితో Pre FAB Structure ను సొంత ఖర్చుతో నిర్మించు కొనవలెను. అందుకు అనుగుణంగా టెండరు దాఖలు చేయవలెను.
   2) కేటాయించబడు ఖాళీ స్థలం 860 చ॥అడుగులు
   3) అగ్నిమాపకశాఖ వారు నిర్ణయించిన కనీస ధర 125 చ॥ అడుగు నెలకు టెండరుదారుడు కనీస ధర తగ్గకుండా లీజు ఫీజును దాఖలు చేయవలెను.

2. లీజు కాలపరిధి ఈ క్రింది విధముగా ఉండును : లీజు గడువు 6 సంవత్సరములకు మంజూరు చేయబడును.

3. స్టాంప్ డ్యూటీ :

   లీజు గడువు 1 సం॥ తగ్గకుండా 6 సం॥ మించకుండా ఉన్న స్టాళ్ళకు అగ్రిమెంటు పూర్తి కాలమునకు సంబంధించి సరాసరి వార్షిక అద్దె పై 2% స్టాంపు డ్యూటీ చెల్లించవలెను.

4. టెండరు ఫారములను సంబంధిత **కేంద్ర అగ్నిమాపక అధికారి వారి కార్యాలయం, విజయవాడ -1.** వారి కార్యాలయము నుండి ఆఫీసు పనిచేయు రోజులలో (ఉదయం గం॥10.30 నుండి సాయంత్రం 05.00 గం॥ల వరకు) కొనుగోలు చేసుకొనవచ్చును. టెండరు ఫారం ధర రూ.100/- .

5. టెండరు ఫారములు అమ్మకానికి చివరి తేది :

   (ఎ) టెండరు ఫారముల అమ్మకముల తేది : 2.12.2019 నుండి 16.12.2019 తేది వరకు అన్ని ఆఫీసు పని దినములలో ( కార్యాలయ పని వేళలు : ఉదయం 10.30 గం॥లనుండి సాయంత్రం 05.00 గం॥ వరకు)

   (బి) టెండర్లు తెరుచు సమయము : తేది. 17.12.2019 మధ్యాహ్నం 03.00 గం॥లకు స్థానిక అగ్నిమాపక అధికారి కార్యాలయం, విజయవాడ.

6. ఎ) పూర్తి చేసిన టెండరు ఫారముతో రూ.5000/- ధరావత్తు (బయానా) సొమ్ము మొత్తానికి Administrative Officer A.P., S.D.R.F.S. వారి పేర చెల్లుబాటగునట్లు ఏదేని జాతీయ బ్యాంకు నుంచి పొందిన క్రాస్డ్ డిమాండ్ డ్రాఫ్ట్ (చెక్కులు అనుమతించబడవు) జతచేసి సీల్డు కవరు లో ఉంచి టెండరు బాక్సునందు వేయవలెను. సీల్డు కవరులో వ్యాపార స్వభావం వ్రాసి స్థానిక అగ్నిమాపక అధికారి కార్యాలయం, విజయవాడలో ఉంచిన టెండరు బాక్సుల్లో ది. 2.12.2019 నుండి 16.12.2019 వరకు ఉ॥ 10.30 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల వరకు వేయవచ్చును.

బి) టెండరు వేయదలచుకొన్నవారు, ముందు జాగ్రత్తగా తాము టెండరు వేయదలచుకొన్న ఖాళీ స్థలము వసతిని, స్వయంగా పరిశీలించుకొని సంతృప్తి చెందిన తర్వాత మాత్రమే టెండర్లలో పాల్గనవలెను. టెండరు వేసి, టెండరు అమోదం పొందిన తరువాత వసతి నిర్మాణములో మార్పు చేర్పులకు, వినతులను అమోదించబడవు.

సి) టెండరు ఫారమును ఎవరిపేరు మీద తీసికొనెదరో వారు మాత్రమే టెండరులో పాల్గనవలయును. టెండరు ఫారం ఒకరి పేరు మీద కొని వేరొకరి పేరు మీద టెండరు వేసిన, టెండరును తిరస్కరించి, రూ.10,000/- జరిమానాగాని లేక 25 % E.M.D. రుసుము జప్తుగాని ఏది తక్కువ అయినచో ఆ జరిమానా విధించబడుతుంది. సదరు టెండరు ఫారంను తిరస్కరించబడును.

డి) ధరావత్తు సొమ్ము (బయానా)చెల్లించని టెండరు ఫారం ఏ కారణం చూపకుండా తిరస్కరించబడును.

ఇ) ఏ కారణం తెలుపకుండానే టెండరు / అన్ని టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు అన్ని హక్కులు మరియు అధికారములు అగ్నిమాపక డిపార్టుమెంట్ కలిగి యున్నది.

ఎఫ్) టెండరు దారుడు పాస్‌పోర్టు సైజు ఫోటోను టెండరు ఫారం పైన అతికించవలెను.

జి) టెండరును నిర్దేశించిన టెండరు ఫారముతోనే దాఖలు చేయవలెను.

హెచ్) టెండరుదారుడు చేయదలచుకున్న వ్యాపారమును టెండరు ఫారములో నిర్ణీత గడిలో మాత్రమే తెలుపవలెను. దిద్దుబాట్లు లేక టెండరు నోటిఫికేషనులో పేర్కొనబడిన వ్యాపారము కాక మరే ఇతర వ్యాపారమును పేర్కొన్న సందర్భములో సదరు టెండరు చెల్లుబాటు కాదు మరియు ధరావత్తు సొమ్మును జప్తు చేయబడును.

ఐ) టెండరును మైనరులు దాఖలు చేయకూడదు. మైనరు తరపున టెండరు వేయకూడదు. అట్లువేసిన ఎడల టెండరును తిరస్కరించి ధరావత్తు సొమ్ము జప్తుచేయబడుతుంది.

జె) ప్ర ఇతర సమాచారం కొరకైనను లేక సందేహ నివృతికొరకు <u>**ప్రాంతీయ అగ్నిమాపక అధికారి తూర్పు ప్రాంతం వారిని**</u> సంప్రదించవచ్చును.

కె) టెండరు నోటిఫికేషన్‌కు సంబంధించి కాని స్టాల్ కేటాయింపుకు సంబంధించి కాని, అనుబంధంగా తీసుకు రాబడిన కోర్టు ఆర్డర్లకు డిపార్టుమెంట్ ఎటువంటి బాధ్యత వహించదు. ఈ విషయంలో కోర్టు ఆదేశాల మేరకు చర్య తీసుకొనబడును మరియు ధరావత్తు సొమ్ము కు ఎటువంటి వడ్డీ చెల్లించబడదు.

యల్) లీజును టెండరుదారుడు పేర్కొన్న నెలకు లీజుఫీజు క్రింద అగ్నిమాపక శాఖకుచెల్లించబోవు పైకము ఆధారంగా ఇవ్వబడుతుంది. వచ్చిన అన్ని టెండర్లను పరిశీలించిన పిదప, ఈ ప్రక్రియ కొరకు నియమించిన టెండరు కమిటీ వారి సిఫార్సులను అనుసరించి లీజు ఇవ్వబడుతుంది. హెడ్ ఆఫీసు వారి ఆదేశాల ప్రకారము లీజు మంజూరు చేయబడుతుంది.

ఎమ్) టెండరుదారులు నెలకు అగ్నిమాపకశాఖ వారికి చెల్లించదలచిన లీజు ఫీజును టెండరు ఫారములో అంకెలలోనూ మరియు అక్షరముల లోనూ విధిగా పేర్కొనవలెను. ఎటువంటి మార్పుచేర్పులకు అవకాశము లేదు. అంకెలలో పేర్కొన్న మొత్తానికి అక్షరాలలో పేర్కొన్న మొత్తానికి తేడాలున్న ఎడల అక్షరాలలో పేర్కొన్న మొత్తాన్ని లీజు ఫీజుగా పరిగణనలోనికి తీసుకొనబడును.

యన్) Successful Bidder తన యొక్క బ్యాంక్ అకౌంట్ (జాతీయ బ్యాంక్) ప్రూఫ్ మరియు స్టేట్‌మెంట్, అడ్రస్ ప్రూఫ్, స్థిర/చర ఆస్థుల వివరములు, ఎలాట్‌మెంట్ ఆర్డర్ తీసుకొన్న ఏడు రోజుల లోపుగాని, ఎలాట్‌మెంట్ ఆర్డర్ తేది నుండి 15 రోజుల లోపు గాని ( ఏది ముందు అయినచో) ఇవ్వవలెను. అనగా సెక్యూరిటీ డిపాజిట్ తో పాటు బ్యాంక్ అకౌంట్ (జాతీయ బ్యాంక్) ప్రూఫ్ మరియు స్టేట్‌మెంట్, అడ్రస్ ప్రూఫ్, స్థిర/చర ఆస్థుల వివరములు (ఎలాట్‌మెంట్ ఆర్డర్ అనుసరించి) ఇవ్వవలసి ఉంటుంది.

ఓ) Successful Bidder తన బ్యాంక్ అకౌంట్, స్థిర/చర ఆస్థులు లేని ఎడల, వాటికి సంబంధించి అనగా బ్యాంక్ అకౌంట్ మరియు స్థిర, చర ఆస్థులు లేవు అని అఫిడవిట్ (ఎలాట్‌మెంట్ ఆర్డర్ అనుసరించి) ఇవ్వవలెను .

పి) ఒక వేళ Successful Bidder బ్యాంక్ అకౌంట్, స్థిర/చర ఆస్థుల వివరములు లేక అఫిడవిట్ (బ్యాంక్ అకౌంట్, స్థిర చర ఆస్థులు లేవు అని) గాని నిర్ణీత వ్యవధిలోపు (అలాట్‌మెంట్ ఆర్డర్ ననుసరించి) ఇవ్వని ఎడల ధరావత్తు సొమ్ము జప్తు చేయబడుతుంది. సెక్యూరిటి డిపాజిట్ నిర్ణీత వ్యవధి లోపు కట్టని ఎడల ధరావత్తు రుసుము జప్తు చేయబడుతుంది.

క్యూ) Successful Bidder బ్యాంక్ స్టేట్‌మెంట్‌ను గత రెండు సంవత్సరముల ముందునుండిగాని లేదా బ్యాంకు ఖాతాను ప్రారంభించినాటినుండి గాని ఏది ముందు అయినచో దానిని ఇవ్వవలెను.

**<u>6. లీజు ఫీజు, వసూలు :</u>**

**<u>ఎ) లీజు కాల పరిమితి 6 సంవత్సరములు. ప్రతి సంవత్సరము మందు సంవత్సరం లీజుపై 5% అధికంగా లీజు చెల్లించవలెను.</u>**

బి) టెండరు పొందిన టెండరుదారులు టెండరు ఖరారు లేఖ తీసుకొన్న 7 రోజులలోగాని, టెండరు ఖరారు లేఖ తేది నుండి 15రోజులలో ఏది ముందు అయినచో ఆ రోజులోగా సెక్యూరిటి డిపాజిట్‌ను (**అనగా 3 నెలల అత్యధిక నెలసరి లీజు ఫీజులకు సమానమగు మొత్తము అనగా 6వ సంవత్సరపు లీజు ఫీజు ఆధారముగా** మరియు ఒకనెల అడ్వాన్స్ లీజు ఫీజు) చెల్లించవలెను. చెల్లించని ఎడల ధరావత్తు రుసుము జప్తు చేయబడుతుంది. రు.100/- నాన్ జ్యుడిషియల్ స్టాంప్ పేపరులో స్టాంపు డ్యూటి చెల్లించి లీజు ఒప్పందం చేసుకోవలెను.

సి) టెండరుదారుడు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించిన 60వ రోజు నుండిగానీ, వ్యాపారము ప్రారంభించిన తేదినుండి గానీ, ఏది ముందైనచో ఆ రోజు నుండి విధిగా (ఖాళీ స్థలమునకు మాత్రమే). హెడ్ ఆఫీసు వారి ఆదేశాలను అనుసరించి లీజు ఫీజు చెల్లించవలెను.

డి) లీజు ఫీజును ప్రతినెల 10 తేదిలోపు ఒక నెల ముందుగా చెల్లించవలయును. 10వ తేది సెలవు అయిన యెడల మరుసటి పని దినములో లీజు ఫీజును చెల్లించవలెను.

ఇ) లీజు ఫీజు చెల్లించుటలో జాప్యం జరిగిన యెడల సదరు లీజు దారుడు జాప్యము జరిగిన తేది నుండి బకాయిపడిన మొత్తమునకు నెలకు 3% చొప్పన అపరాధ రుసుము విధించబడును మరియు ఆ అపరాదరుసుముకు కూడా 18% చెల్లించవలెను. లీజు కాల పరిమితి ముగిసిన తరువాత లీజు పొడిగించబడదు.

ఎఫ్) టెండరు గ్రహీత లీజు ఫీజును, డిపార్టుమెంటుతో ఎంతమేరకు చెల్లించగలనని అంగీకారము అయినాడో, అంత మొత్తము లీజు ఫీజును డిపార్టుమెంట్‌కు ప్రతి నెల చెల్లించవలయును. దీనిలో ఎటువంటి మినహాయింపులు ఉండవు. సంబంధిత హెడ్ ఆఫ్ది డిపార్ట్‌మెంట్ వారికి పైన పేర్కొనబడిన లీజు ఫీజులు వసూలు చేయుటకు మరియు పెనాల్టీలు విధించుటకు డిపార్టుమెంటు తరుపున అధికారము కలదు.

7. కరెంటు మరియు నీటి చార్జీలు వసూలు :

ఎ) లీజుదారుడు తన సొంత ఖర్చుతో కరెంటు/నీరు సరఫరా పొందవలసి ఉంటుంది. కరెంటు చార్జీలు రీడింగు ప్రకారము, టెండరు కమిటీ సూచించిన నియమాలు మరియు ఎప్పటి కప్పడు సవరింపబడే కరెంటు రేట్లననుసరించి వసూలు చేయబడును. (విద్యుత్ శాఖ వారి ఆదేశాలననుసరించి)

బి) కరెంటు మీటరు (డీజిటల్) మరియు ఇ.ఎల్.సి.బి.లను లీజుదారుని సొంతఖర్చుతో బిగించుకొనవలెను. కరెంటు మీటరు పనిచేయక పోయినట్లయితే తన సొంత ఖర్చుతో లీజుదారుడే మరమ్మత్తు చేయించుకొనవలెను. మరమత్తు పూర్తయ్యేవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుంది.

సి) లీజు దారుడు నీటి చార్జీలు మరియు కరెంటు చార్జీలు ప్రతి నెల 10వ తేది లోపు చెల్లించవలయును. అట్లుచెల్లించని యెడల బకాయిపడిన మొత్తమునకు నెలకు 3% చొప్పున అపరాధ రుసుము విధించబడును.

డి) టెండరు గ్రహీత తాత్కలిక కరెంటు ఏర్పాటు కొరకు ఒక సబ్ మీటరు తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేసుకొనవలెను. పూర్తి స్థాయి ఏర్పాట్లు చేసుకొనేవరకు, తాత్కలిక పద్ధతిపై వినియోగించిన విద్యుత్ వినియోగ చార్జీలు యూనిట్ ఆఫీసరుచే వసూలు చేయబడును. నిరంతర విద్యుత్ / నీటి సరఫరాకు డిపార్టుమెంట్ ఎటువంటి వాగ్ధానము చేయదు. విద్యుత్ సరఫరా నిలిచిపోయినప్పుడు టెండరుదారుడు తన స్వంత ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేసుకొనవలెను. జనరేటరు ఏర్పాటు చేసు కొనే నిర్ణయం డిపార్టుమెంట్ అనుమతికి లోబడి ఉంటుంది. పూర్తయ్యేవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుంది.

**8. వ్యాపారం చేయుటకు కనిష్ఠ కాల పరిమితి :**

ఎ) లీజుదారులు అగ్రిమెంట్ తేది నుండి కనీసం 1 సంవత్సరము వ్యాపారము తప్పనిసరిగా చేయవలెను.

బి) ఏ కారణము చేతనైనా లీజు దారుడు కనిష్ఠ కాల పరిమితికి ముందే స్టాలును ఖాళీ చేయదలచినచో, కనిష్ఠ కాలపరిమితి లో మిగిలిన కాలమునకు చెల్లించవలసిన రుసుము మరియు బకాయి పడిన లీజు రుసుము మొత్తమును చెల్లించి మాత్రమే ఖాళీ చేయవచ్చును.

సి) పైన పెర్కొనిన కనిష్ఠ కాలపరిమితికి మిగిలిన కాలమునకు చెల్లించవలసిన రుసుము మరియు బాకీ పడిన లీజు రుసుము చెల్లించిన యెడల మాత్రమే, సెక్యూరిటి డిపాజిట్ తిరిగి ఇవ్వబడుతుంది. ఒకవేళ లీజు దారుడు కనిష్ఠ కాల పరిమితికి చెల్లించవలసిన రుసుము మరియు బాకీపడిన లీజు రుసుములు కట్టని యెడల ఆ రుసుమును అతని యొక్క సెక్యూరిటీ డిపాజిట్ నుండి మినహాయించుకొనుటకు మరియు సర్దుబాటు చేసుకొనుటకు డిపార్టుమెంట్‌కు అధికారము కలదు. సెక్యూరిట్ డిపాజిట్ కూడా బకాయిలకు చాలని యెడల లీజు దారుడే ఆ బకాయిలను నిర్ణీత కాలపరిధిలో చెల్లించవలసి ఉంటుంది.

(డి) ఎవరైనా లీజు దారులు కనీస లీజు కాల పరిమితి 1 సంవత్సరము పూర్తి అయిన పిదప మాత్రమే ఖాళీ చేయవచ్చును. తొమ్మిది (9) నెలల వ్యాపారము నిర్వహించిన పిదప మిగిలిన లీజు కాలంలో ఎప్పుడైనా 3 నెలల ముందస్తు నోటీసుతో మాత్రమే స్టాలును ఖాళీచేయుటకు అనుమతించబడును.

9. ధరావత్తు సొమ్ముకు ( E.M.D ) ఎటువంటి వడ్డీ చెల్లించబడదు. టెండర్లు ఖరారు పూర్తి అయిన పిదప టెండరు దక్కని టెండరు దారులకు ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించబడుతుంది. కార్పొరేషన్ పరిధి దాటి కోర్టు వారి ఆదేశముల దృష్ట్యా టెండరు ఖరారు చేసే విషయములో జరుగు జాప్యమునకు, డిపార్టుమెంట్ ఎటువంటి బాధ్యత వహించదు. ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లించుటకు జరుగు జాప్యమునకు డిపార్టుమెంట్ ఎటువంటి బాధ్యత వహించదు & ధరావత్తు సొమ్ముకు వడ్డీ చెల్లించబడదు.

10. టెండరుదారుడు చెల్లించిన ధరావత్తు సొమ్మును (E.M.D) ఈ క్రిందనుదహరించిన పరిస్థితులలో జప్తు చేయబడును, టెండరు ఫారం తిరస్కరించబడుతుంది.

(ఎ) టెండరు ఫారంను నమూనాకు విరుద్ధముగా సమర్పించిన యెడల

(బి) టెండరు నోటిఫికేషన్ లో ప్రకటించిన ధరావత్తు సొమ్ముకన్నా తక్కువ చెల్లించినయెడల

(సి) టెండరు నోటిఫికేషన్‌లో తెలిపిన దానికి విరుద్ధముగా ధరావత్తు సొమ్మును ఇతర రూపములో చెల్లించిన యెడల

(డి) టెండరు ఫారములు అసంపూర్తిగా పూరించిన యెడల లేక షరతులు/అదనపు షరతులతో సమర్పించినయెడల

(ఇ) టెండరు నోటిఫికేషన్‌లో తెలుపని వ్యాపారమునకు టెండరు దాఖలు చేసిన యెడల

(ఎఫ్) టెండరు మైనరుచే దాఖలుచేయబడిన లేక మైనరు తరుపున దాఖలు చేసిన యెడల

(జి) టెండరు దక్కించుకొన్న టెండరు గ్రహీత టెండరు ఖరారు లేఖ తీసుకొన్న 7 రోజులలోగా కాని టెండరు ఖరారు లేఖ తేది నుండి 15 రోజుల్లోగా కాని ఏది ముందైనచో ఆ రోజు లోగా సెక్యూరిట్ డిపాజిట్ మొత్తమును చెల్లించుటలోవిఫలమైన యెడల

11. సెక్యూరిటి డిపాజిట్ :

(ఎ) సెక్యూరిటి డిపాజిట్ ( **అనగా 3 నెలల అత్యధిక నెలసరి లీజు ఫీజులకు సమానమగు మొత్తము అనగా 6వ సంవత్సరపు లైసెన్సు ఫీజు ఆధారముగా** మరియు ఒక నెల అడ్వాన్స్ లీజు రుసుము) టెండరు గ్రహీత టెండరు ఖరారు లేఖ తీసుకొన్న 7 రోజులలోగాని, టెండరు ఖరారు లేఖ తేది నుండి 15 రోజులలోగాని, ఏది ముందైనచో ఆ రోజు లోగా చెల్లించవలెను.

(బి) సెక్యూరిటి డిపాజిట్పై ఎటువంటి వడ్డీ చెల్లించబడదు.

(సి) లీజు గడువు తేది ముగిసిన తర్వాత మాత్రమే సెక్యూరిటి డిపాజిట్ తిరిగి చెల్లించబడుతుందే తప్ప లీజు గడువు లోగా చెల్లించవలసిన బకాయిలకు సర్దుబాటు చేయటం జరగదు.

12. సెక్యూరిటి డిపాజిట్ జప్తు చేయుట :

(ఎ) టెండరు ఖరారుదారుడు నిర్దేశించిన కాలములో అగ్రిమెంట్ చేసుకొనని యెడల, సెక్యూరిట్ డిపాజిట్ జప్తు చేయబడుతుంది. (టెండరు ఖరారు లేఖలో పేర్కొనిన విధముగా)

(బి) టెండరు ఖరారుదారుడు సెక్యూరిటి డిపాజిట్ చెల్లించిన తర్వాత నిర్దేశించిన కాలములో వ్యాపారము ప్రారంభించని యెడల సెక్యూరిటి డిపాజిట్ జప్తు చేయబడుతుంది (టెండరు ఖరారు లేఖను అనుసరించి)

(సి) లీజు ఒప్పంద పత్రములో పేర్కొనిన మరియు ఇతర నియమ నిబంధనలు ఉల్లంఘించినయెడల.

13. వ్యాపారము యొక్క స్వభావము మార్పు :

లీజుదారుడు టెండరు నోటిఫికేషన్లో పేర్కొనబడి లీజు ఇవ్వబడిన వ్యాపారమును మాత్రమే నిర్వహించవలెను. వ్యాపారం మార్పు చేయుటకు అనుమతిలేదు. ఏ లీజు దారుడైన టెండరు నోటిఫికేషన్ లో పేర్కొనబడి లీజు ఇవ్వబడిన వ్యాపారమును కాక మరి ఏ ఇతర వ్యాపారమును నిర్వహించుచున్నట్లు కనుగొనినచో సదరు లీజును రద్దు చేసి సెక్యూరిటి డిపాజిట్ జప్తు చేయబడుతుంది.

14. షాపు / స్టాలు స్థలములకు కేటాయించబడిన పరిధి :

(ఎ) లీజు దారుడు టెండరు నోటిఫికేషన్ లో పేర్కొనబడిన మరియు ఒప్పంద పత్రములో నమోదు కాబడిన తనకు కేటాయించబడిన స్థల పరిధిలో మాత్రమే వ్యాపారమును నిర్వహించవలెను. ఎట్టి పరిస్థితులలోను ప్రక్కషాపు లేక స్టాలుకు చొచ్చుకు రాకూడదు. అక్రమణలు 3 సార్లుకన్నా (క్యాలెండర్ సంవత్సరములో) ఎక్కువ కనుగొన్న లీజు రద్దు చేసి సెక్యూరిటి డిపాజిట్ జప్తు చేయబడును.

(బి) లీజుదారునకు కేటాయించిన స్థలము అగ్ని మాపక శాఖకి అవసరమైన యెడల ఆ యొక్క స్థలమును కుదించుటకు లేక వేరొక ప్రదేశమునకు మార్చుటకు లేక

(సి) లీజుదారుడు తనకు కేటాయించిన స్థలముకాక ఇతర స్టాల్స్/ప్లాట్ ఫారములు ఆక్రమించిన యెడల రూ.1000/- పెనాల్టీలు విధించబడును. పెనాల్టితో పాటు ప్రోరేటా ప్రకారము ఆక్రమించిన స్థలమునకు అదనపు లీజు ఫీజు వసూలు చేయబడును.

(డి) లీజుదారుడు ఆక్రమణలు 3 సార్లుకన్నా ఎక్కువ కనుగొనినయెడల (క్యాలెండరు సం॥లో) 7 రోజుల ముందస్తు నోటీసుతో లీజు రద్దు చేయబడి సెక్యూరిటి డిపాజిట్ జప్తు చేయబడును.

15. నాన్ ఎక్స్క్లూజివ్ బేసిస్ : స్థలం, గోడౌన్లు, మరియు ఇతర షాపుల కేటాయింపు పూర్తిగా నాన్ ఎక్స్క్లూజివ్ బేసిస్ పైన కేటాయించబడును. అనగా ఒకే విధమైన వ్యాపారము ఒకరు లేక అంతకంటే ఎక్కువ లీజు దారులకు అదే ఆవరణలో కేటాయించే అధికారం డిపార్టుమెంట్కు కలదు.

16. సబ్ స్టాల్ / ఔట్ లెట్ల లీజుదారుడు తమకు కేటాయించిన షాపును సబ్ స్టాల్ క్రిందకు మార్చరాదు మరియు అవుట్‌లెట్‌లను పెట్టరాదు.

17. సబ్ లెటింగ్ : తమకు కేటాయించిన షాపు/స్టాళ్ళను వేరొకరికి కేటాయించే అధికారము టెండరు గ్రహీతకు లేదు. ఈ నిబంధన అతిక్రమించిన వారి యొక్క లీజును రద్దుపరచి సెక్యూరిటీ డిపాజిట్ జప్తు చేయబడుతుంది. (7 రోజుల ముందస్తు నోటీసుతో)

18. హాకర్లు : షాపులు / స్టాళ్ళు, మొదలగు లీజు దారులు ఎటువంటి పరిస్థితులలోను ఎట్టి కారణాల చేతనూ హాకర్లను నియమించుటకు అనుమతి లేదు. హాకర్లను నియమించరాదు.

19. లీజుదారుడు మరణించిన సందర్భములో అట్టి లీజు ముగిసినట్లే. అట్టి సందర్భములో లైసెన్సర్ (అగ్నిమాపకశాఖ) చే లీజుదారునికి సంబంధించి చట్ట బద్ధమైన వారసులకు అవే షరతులు / నిబంధనలతో మిగిలిన గడువు కాలానికి వ్యాపారము నిర్వహించుకొనుటకు అనుమతి ఇవ్వబడుతుంది. అయితే సంబంధిత చట్టబద్ధమైన వారసులు తాజాగా లీజు ఒప్పందం (అగ్రిమెంట్) చేసుకొనవలెను.

20. లీజును ఈ క్రింద ఉదహరించిన పరిస్థితులలో 7 రోజల ముందస్తు నోటీసుతో రద్దు చేసి సెక్యూరిటి డిపాజిట్ జప్తు చేయబడును.

ఎ) లీజుదారుడు వరుసగా మూడు నెలల లీజు ఫీజు బకాయిపడిన ఎడల లేదా క్యాలండర్ సం॥లో మూడుసార్లు లీజు ఫీజు బకాయి పడిన యెడల

బి) లీజు దారుడు స్టాలు /షాపులో వరుసగా 90 రోజులు వ్యాపారము చేయని యెడల

డి) లీజుదారుడు టెండరు నోటిఫికేషన్‌లో పేర్కొనబడినట్లుగా / లీజు ఒప్పంద పత్రములో నమోదు చేయబడిన వ్యాపారము కాకుండా మరే ఇతర వ్యాపారము నిర్వహించిన యెడల

ఇ) లీజు ఒప్పంద పత్రములో పేర్కొన్న మరియు ఇతర నియమ నిబంధనలు ఉల్లంఘించిన యెడల

ఎఫ్) లీజుదారుడు అసాంఘీక కార్యకలాపాలు / చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన యెడల

జి) లీజుదారుడు / వారి ప్రతినిధులు గాని, డిపార్ట్‌మెంట్‌తో అమర్యాదగా ప్రవర్తించిన లేక గాయపరచిన యెడల

21. లీజు ఖరారైన టెండరుదారుడు (షాపులు/ఖాళీస్థలము మొ॥నవి) తన వ్యాపారమును నిర్వహించుటకు అవసరమయ్యే మార్పులు, మౌలిక సదుపాయములు, ప్లానులు మొదలగునవి ఆర్.టి.సి/మున్సిపల్/పోలీసు/కార్పొరేషన్ తదితరశాఖల ముందస్తు అనుమతితో, తన స్వంత ఖర్చుతో ఏర్పాటు చేసుకొనవలెను. దీనికి సంబంధించి ఏవిధమైన కాలపరిమితి మినహాయింపు ఇవ్వబడదు. ఇంటర్‌నెట్ లీజుదారులు గవర్నమెంట్ / పోలీసు తదితర శాఖల ఆదేశాలు విధిగా పాటించవలెను. దీనికి సంబంధించి ఒక రిజిష్టరు ఉంచవలెను. తనిఖీ అధికారులు అడిగినప్పుడు సంబంధిత రిజిష్టరును చూపించవలెను.

22. లీజుదారునకు ఏ కండీషన్‌లో అగ్నిమాపకశాఖవారు ఇచ్చెదరో, లీజు కాలము పూర్తి అయిన తరువాత అదే కండీషన్‌లో స్టాల్‌ను అగ్నిమాపకశాఖ వారికి లీజుదారుడు అప్పచెప్పవలెను. ఏమైనా నష్టం / డామేజ్ డిపార్టుమెంట్ ఆస్థికి సంభవించిన యెడల, ఆ నష్టమును లీజు దారుడు చెల్లించని యెడల, సెక్యూరిటి డిపాజిట్ నుండి రికవరీ చేయబడును.

23. లీజుదారుడు స్టాల్‌ను మరియు స్టాల్ పరిసరములను ఎల్లప్పుడు శుభ్రంగా ఉంచవలయును. అగ్నిమాపక శాఖ అధికారులు మరియు మున్సిపల్/ కార్పొరేషన్ మొదలగు అధికారులు శుభ్రత & నాణ్యత గురించి స్టాల్‌ను తనిఖీ చేయవచ్చును.

24. వ్యాపార స్థలములో వ్యాపారము యొక్క పేరు తప్ప ఎటువంటి వాణిజ్య ప్రకటనలు ప్రదర్శించరాదు.

25. లీజుదారుడు తమకు కేటాయించిన స్టాలులో వ్యాపార స్వభావము యొక్క పేరును? **Glow Sign Boards** ద్వారా తగిన పరిమాణములో తన సొంత ఖర్చులతో బోర్డును ఏర్పాటు చేయవలెను. షాపునకు ఒక బోర్డు మరియు క్యాంటీన్‌కు రెండు బోర్డులు అనుమతించబడును.

26. లీజుదారుడు తనకు కేటాయించిన స్థలములో మొత్తముగా గాని / కొంత భాగాన్నిగాని ఇతరులు వాడుకొనుటకు అనుమతించబడదు.

27. ఉత్తర ప్రత్యుత్తరములు డైరక్టర్ జనరల్ చే లీజుదారునికి మరియు లీజుదారుని నుండి డైరక్టర్ జనరల్ అగ్నిమాపక శాఖకు వ్రాత పూర్వకముగా మాత్రమే ఉండవలెను.

28. అగ్రిమెంట్ కాలము పూర్తి అయిన పిదప లేక లీజు రద్దు చేయబడిన సందర్భములలో

ఎ) లీజుదారుడు తనకు కేటాయించిన స్టాల్స్‌ను అగ్రిమెంట్ కాలము పూర్తి అయిన తదుపరి లేక లీజు రద్దు అయిన సందర్భములో ఎలాట్‌మెంట్ అప్పుడు అగ్నిమాపక శాఖ వారు ఏ కండీషన్‌లో షాపును ఇచ్చియున్నారో అదే కండీషన్‌లో అగ్నిమాపకశాఖ వారికి స్టాలును అప్పగించవలయును.

బి) ఒకవేళ లీజుదారుడు డిపార్టుమెంట్‌కు షాపు/స్టాల్‌ను అప్ప చెప్పని యెడల షాపు /స్టాల్‌నకు తాళము వేసి స్వాధీనము చేసుకొను అధికారము డిపార్టుమెంట్‌కు కలదు

సి) డిపార్టుమెంట్ స్వాధీనము చేసికొనిన వారం రోజులలో డిపార్టుమెంట్‌కు చెల్లించవలసిన అన్ని బకాయిలు (అనగా లీజు ఫీజు కరెంటు మరియు నీటి చార్జీలు మొ॥నవి) వడ్డీతో కలిపి చెల్లించి లీజు దారుడు తన సామానులను తీసికొన వచ్చును.

డి) వారం రోజుల లోపు పైన పేర్కొన్నబడినవి చెల్లించని ఎడల అగ్నిమాపకశాఖ వారికి ఆ సామానులను వేలము వేయు అధికారము కలదు. (ఏ విధమైన నోటీసులు లేకుండా)

ఇ) వేలమునకు అగు ఖర్చు లీజు దారుడే భరించవలసి ఉంటుంది.

ఎఫ్) వేలము వేయగా వచ్చుసొమ్మును లీజు దారుడి బకాయిలకు సర్దుబాటు చేయబడతాయి ఇంకను మిగిలిన ఎడల అవి లీజు దారునికి తిరిగి ఇవ్వబడును.

29. లీజు ఖరారైన టెండరు దారుడు స్టాల్ నందు వ్యాపారమును నడుపుటకు స్టాల్‌నకు అవసరమయ్యే మార్పులు, మౌలిక సదుపాయములు మరియు మరమత్తులు అగ్నిమాపకశాఖ వారి ముందస్తు అనుమతితో, తన స్వంత ఖర్చుతో ఏర్పాటు చేసు కొనవలెను.

30. లీజుదారుని వ్యాపార సరళి సరిగా లేని ఎడల లీజును రద్దు పరచే అధికారము అగ్నిమాపక శాఖకు కలదు. దీనిపై అంతిమ నిర్ణయాధికారము అగ్నిమాపక శాఖదే.

31. కేటాయించబడిన స్థలము ఒక వేళ డిపార్టుమెంట్‌కు అవసరమైనచో ఒక నెల ముందస్తు నోటీసు ఇచ్చి లీజు రద్దు చేయబడును.

32. స్టాలు/షాపులకు సంబంధించి కేటాయింపుల విషయంలో అన్ని వివాదములకు డైరెక్టర్ జనరల్ వారిదే తుది నిర్ణయము.

33. డామేజిలు / నష్ట పరిహారముల్లు

ఎ) లీజుదారుని ఆస్తికి చోరీ మరియు షాపులోని సామాగ్రికి సంభవించు నష్టమునకు డిపార్టుమెంట్‌కు ఎటువంటి సంబంధంలేదు. అటి పరిస్థితులలో లీజుదారునికి చెందిన యంత్రములు, వస్తువులు మరియు వ్యక్తులకు కలుగు నష్టమునకు తానే బాధ్యత వహించవలెను.

బి) లీజుదారుడు తన షాపు మరియు ఖాతాదారులకు చెందిన సామాగ్రి / వస్తువుల రక్షణకు లీజుదారుడే తన స్వంత ఏర్పాట్లు చేసుకొనవలెను.

సి) తమ వల్ల ప్రక్క వారికి నష్టము సంభవించిన పక్షములో, వారికి నష్ట పరిహారము లీజుదారుడే చెల్లించవలెను.

డి) లీజుదారుడు తన స్టాలులోని సిబ్బందికి మృత్యువు/గాయ పడిన సందర్భములో ఇవ్వవలసిన క్లెయిమ్‌లకు తానే స్వయంగా బాధ్యుడు. దీనికి సంబంధించి డిపార్టుమెంట్‌కు ఎటువంటి బాధ్యత లేదు.

34. బాలకార్మికులను పనియందు నియమించరాదు.

35. లీజుదారుడు తన లీజుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ/కేంద్ర ప్రభుత్వ/కార్పొరేషన్ /మున్సిపల్/లోకల్ అథారిటీల నుండి విధిగా పర్మిషన్లు/ పత్రములు / లీజులు తన సొంత ఖర్చుతో తీసుకొని తన వ్యాపారమును కొనసాగించవలెయును మరియు అన్ని రకముల ఫీజులు / టాక్సులు అన్నియు లీజుదారుడే భరిచవలెను.

36. లీజుదారుడు గవర్నమెంటునకు సంబంధించి (కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ) అన్ని లేబర్ రూల్స్ & రేగ్యులేషన్స్‌నకు బాధ్యుడై తన వ్యాపారమును కొనసాగించవలెను. తమ పని వార్లకు సంబంధించి అన్ని రకములు క్లైములు / నష్ట పరిహారములకు లీజుదారుడే బాధ్యత వహించవలెను. లేబర్ యాక్టునకు బద్ధుడై లీజుదారుడు తమ పని వార్లను నియమించుకొనవలెను. అన్ని రకములు టాక్సులు / పన్నులు లీజుదారుడు చట్ట బద్ధతకు లోబడి చెల్లించవలెను.

37. బంద్‌లు/రైడింగ్‌లు/ఆందోళనలు/వరదలు/అగ్నిప్రమాదాలు/స్ట్రయిక్‌లు/ప్రకృతి వైపరీత్యాలు మొ॥నవి బయటనుండి/వ్యక్తుల నుండి /సమూహముల నుండి గాని సంభవించినపుడు ఆ సమయములో వ్యాపారము జరగనపుడు ఆ సమయమునకు లీజుదారుడు లీజు ఫీజు చెల్లించుటలో మినహాయింపు లేదు. ఆ కాలమునందు వ్యాపారము జరగకపోయినను లీజు ఫీజును తప్పనిసరిగా చెల్లించవలెను.

**38. <u>జి.ఎస్.టి.</u> జిఎస్.టి. 18% లీజుదారుడు ప్రతినెల అదనంగా చెల్లించవలెను. ఎప్పటికప్పుడు ప్రభుత్వముచే మార్పు చేయబడిన జి.ఎస్.టి. లీజుదారుడే చెల్లించవలెను.**

39. డిపార్టుమెంట్‌కు షరతులు & నియమ నిబంధనలను మార్పుచేయు అధికారము మరియు అదనముగా చేర్చుకొను అధికారము గలదు. అదనముగా చేర్చు షరతులు & నియమ నిబంధనలను లీజుదారుడు విధిగా పాటించి క్రొత్త అగ్రిమెంట్ చేసుకొనవలెను.

40. సాదారణ షరతులూ

(ఎ) సంబంధిత శాఖలనుండి ప్లాన్ అప్రూవల్ తీసుకొనే బాధ్యత లీజుదారుని పైనే కలదు దానికయ్యేఖర్చు లీజుదారుడే భరించవలెను. దీనికి సంబంధించి ఏ విధమైన కాలపరిమితి మినహాయింపు ఇవ్వబడదు. తదుపరి డిపార్టుమెంట్ అనుమతి లేకుండా స్టాలుకు ఎటువంటి మార్పులు, చేర్పులుచేయరాదు.

(సి) ఒకసారి కేటాయించబడిన స్థలమును/స్టాల్‌ను లీజు గడువు ముగిసే వరకు వేరొకచోటుకు మార్పు చేయబడదు.

(జి) యూజర్ ఛార్జెస్ మరియు సి.సి.కెమేరాల చార్జీలు లీజుదారుడే భరించవలెను.

41. ఇంటర్‌నెట్‌కు సంబంధించిన లీజుదారులు సంబంధిత శాఖల పర్మిషన్‌లు వారి స్వంత ఖర్చుతో తెచ్చు కొనవలయును. పోలీసు/ప్రభుత్వ శాఖల వారి ఆదేశములు విధిగా పాటించవలెను.

42. లీజు కాలమునందు రోడ్డు వెడల్పునకు మునిసిపల్/కార్పొరేషన్/గ్రామ పంచాయితీ వారు చేపట్టే పనుల వలన స్టాలుకు జరుగు నష్టమునకు అగ్నిమాపక శాఖకు ఎటువంటి బాధ్యత వహించదు.

43. ఎటువంటి కారణము చూపకుండా స్టాలు యొక్క ఎలాట్‌మెంట్ ఆర్డరును రద్దు చేయు అధికారము డిపార్టుమెంట్ కలిగియున్నది.

44. స్టాల్స్ కి సంబందించిన న్యాయ పరమైన అన్నివివాదములను విజయవాడ పట్టణ పరిధిలో గల న్యాయ స్థానములలో పరిష్కరించుకొనవలెను.

45. బ్యాంక్ ఎ.టి.ఎమ్. ః టెండర్‌లో పాల్గొనే బ్యాంక్లు / ఆర్థిక సంస్థలు / వ్యకుతలు ఆర్.బి.ఐ. వారి అనుమతి పత్రంను టెండరు ఫారమ్‌తో జతపరచవలెను. అట్లు చేయని యెడల టెండర్ ఫారం తిరస్కరించబడును మరియు దరావతు సొమ్మును (ఈ.ఎమ్.డి.) జప్తు చేయబడును.

46. లీజు గడువు ముగిసిన అనంతరం లీజుదారుడు నిర్మించిన Pre FAB Structure అగ్నిమాపకశాఖ స్వాధీనం లోనికి వచ్చును. దీనికి ఎటువంటి సొమ్ము చెల్లించబడదు.

47. వ్యాపార స్వభావము మరియు అనుమతించబడు పదార్ధములుః

1. స్టేషనరీ : అన్ని రకముల స్టేషనరీ వస్తువులు విక్రయించవచ్చును.

2. జిరాక్స్: జిరాక్స్ లోకల్ రేట్ల ప్రకారము తీయవలెను.

3. బేకరీ : బిస్కెట్లు, బ్రెడ్, కేకులు, జామ్, తినటానికి సిద్ధంగా చేసినటువంటి బేకరీ పదార్ధములు మరియు చాక్లెట్లు విక్రయించ వలెను.

4. కూల్ డ్రింక్స్ : ముందుగా ఉత్పత్తి చేయబడి సీసాలలో/ప్యాకట్లలో నిల్వచేసిన (కంపెనీ ఉత్పత్తులు) లిమ్కా, థమ్స్అప్, గోల్డ్‌స్పాట్, పెప్సి, కోకకోలా, మాజా, ఫ్రూటీ మొ॥ లైనవి.విక్రయించ వలెను.

5. ఫ్యాన్సీ & జనరల్ః ప్లాస్టిక్, రబ్బరు వస్తువులు, బ్యాగ్‌లు, లేడీస్ పర్సులు, వేనిటి బ్యాగులు, సబ్బులు , ఫేస్ పౌడర్, చిన్న అద్దములు, డెకరేటివ్ పేపర్ వస్తువులు, ఫోటోఫ్రేమ్‌లు, ఆల్బమ్‌లు, గాజులు, ట్రేలు, బొమ్మలు, సౌందర్య సాధనములు, షేవింగ్‌లు, లోషన్స్, దువ్వెనలు, టూత్ పేస్టులు, బ్రష్‌లు, ప్లాస్కులు, రోల్డుగోల్డు ఫ్యాన్సీ పరికరములు మరియు షాంపులు.

6. చిప్స్ (రెడీమేడ్ చిప్స్) : చిప్స్‌ను బంగాళదుంప, అరటి మొదలగు వాటి నుండి ముందుగా తయారు చే సినవాటినే విక్రయించవలెను. స్టాల్‌లో హాట్ చిప్స్ తయారి అనుమతించబడదు. హాకర్లు అనుమతించబడరు.

7. టి.సమోసా మరియు బిస్కెట్స్ ః మాత్రమే అమ్మవలెను.

8. కూరగాయలు అమ్మవచ్చును.

9. బట్టల షాపు లేదా రెడీమేడ్ గార్మెంట్స్ ః అన్ని రకాల బట్టలు అమ్మవచ్చును.

10. కిరాణా షాపు ః అన్ని రకాల కిరాణ సరుకులు అమ్మవచ్చును.

11. ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ః టెండర్‌దారులు క్వాలిఫైడ్ మెడికల్ ప్రాక్టీషనర్ అయి ఉండవలెను. సంబంధిత సర్టిఫికేట్ కాపీని జతచేయవలెను. ప్రముఖ కంపెనీ మందులు మాత్రమే వాడవలెను. నిషేదితమైనవి వాడరాదు.

12. ఫ్లవర్ స్టాల్ ః పూలు మరియు దండలు అమ్మవలెను.

13. టైలరింగ్ ః బట్టలు బ్యాగులు మరియు పట్టాలు మాత్రమే కుట్టవలెను.

14. బుక్‌స్టాల్ ః నిషేధిత బుక్స్ తప్ప అన్ని బుక్స్ అమ్మవచ్చును.

15. ఐస్‌క్రీమ్ పార్లర్ ః అన్ని రకముల ఐస్ క్రీమ్‌లు విక్రయించ వలెను.

16. ఇంటర్‌నెట్ ః ఇంటర్‌నెట్ లీజుదారులు సంబంధిత శాఖలనుండి అనుమతి తీసుకొని వారి స్వంత ఖర్చుతో వ్యాపారము చేయవలెను. పోలీసు / ప్రభుత్వ తదితర శాఖల ఆదేశాలను విధిగా పాటించవలెను. ఇంటర్‌నెట్ వినియోగదారుల పూ వివరములు ఒక రిజిష్టరు యందు నమోదు చేయవలెను. తనిఖీ అధికారులు అడిగినపుడు సంబంధిత రిజిష్టరు చూపించవలెను.

17. డెయిరీ పార్లర్ ః

బాటిల్/టెట్రాపాక్, డెయిరి మిల్క్, ఫ్లేవర్డ్ మిల్క్, బాదం మిల్క్(కోల్డ్), బటర్ మిల్క్, దూద్ పేడా, లస్సీ, నెయ్యి, బటర్, ఛీజ్, మిల్క్ పౌడర్ మొదలగునవి విక్రయించ వలెను. (కాఫీ, టీ లు అమ్మరాదు).

18. స్వీట్స్ స్టాల్ ః ఆరోగ్య శాఖచే అమోదించబడిన ఎ) అన్ని రకముల మిఠాయిలు (బి) అన్ని రకముల కారపు పిండి వంటలు విక్రయించుటకు అనుమతించబడును.

19. గోడౌన్స్ ః సమస్థ అనుమతించబడిన సరుకులు మరియు ఇతర డొమెస్టిక్ వస్తువులను మాత్రమే నిలువ చేయవలెను. పేలుడు పదార్థాలు మత్తు పదార్థాలు, బ్రుయరీలు, మాంసము, చేపలు మరియు ఇతర నిషేధిత వస్తువులను నిలువచేయరాదు. లైసెన్స్ అనుమతితో మాత్రమే సరుకులు నిలువ వుంచవలెను.

20. మెడికల్ షాపు : మెడికల్ షాపునకు పాల్గొనే టెండర్‌దారులు బి ఫార్మసీ సర్టిఫికేట్‌దారులై / క్వాలిఫైడ్ మెడికల్ ప్రాక్టీషనర్‌కాని అయి ఉండవలెను. సంబంధిత సర్టిఫికేట్ కాపీని జతచేయవలెను. ప్రముఖ కంపెనీల మందులను మాత్రమే విక్రయించవలెను. నిషేధితమైనవి అమ్మరాదు. డాక్టర్‌గారి ప్రిస్కిపిషన్ పై మాత్రమే మందులు అమ్మవలెను. శాంపిల్స్, కాలం గతించిన మందులను అమ్మరాదు.

21. బ్యాంకు ఏ.టి.ఎమ్. : బ్యాంకు ఏ.టి.ఎమ్‌లు మాత్రమే పెట్టవలెను. రిజర్వ్ బ్యాంక్ వారి అనుమతి ఉండాలి.

22. చెప్పుల షాపు : అన్ని రకముల చెప్పులు అమ్మబడును. తయారీకి అనుమతించబడదు.

23. సెల్‌ఫోన్ సేల్స్, సర్వీస్, యాక్సరీస్ & రీచార్జ్ : సెల్‌ఫోన్స్ మాత్రమే విక్రయించవలెను. సెల్‌ఫోన్స్ మాత్రమే సర్వీస్‌కు అనుమతించబడును. రీచార్జ్‌లు మాత్రమే చేయవలెను.

**పై షరతులు మరియు నిబంధనలను నేను అంగీకరించుచున్నాను.**

టెండరుదారుని సంతకము

ALL DIMENSIONS ARE IN FEET




# SITE PLAN

OFFICE OF THE DG FIRE SERVICE, VIJAYAWADA

# టెండరు ప్రకటన

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ, హెడ్ క్వార్టర్స్, విజయవాడ (పోలీస్ కంట్రోల్ రూమ్ ప్రక్కన) ఆఫీసుకు పడమర వైపు అనగా ఆర్.టి.సి బస్టాండ్ రోడ్డు వైపున, వివిధ షాపులు ఏర్పాటునకు **860** చ.అడుగుల ఖాళీ స్థలమునకు **(06)** సంవత్సరములు లీజుకు సీల్డు టెండర్లు పిలవడమైనది, ఆసక్తి గలవారు **Pre-Fab** నిర్మాణంతో మరియు నెలవారీ లీజు ఫీజు చెల్లించు నిబంధనకు లోబడి పాల్గొనవలయును. పూర్తి వివరాలకు స్థానిక అగ్నిమాపక కేంద్రాధికారి, విజయవాడ **Cell No: 9963723748** ను సంప్రదించగలరు. మరియు పై వివరాలకు **fireservices.ap.gov.in website** ను చూడగలరు.

సంచాలకులు

అగ్నిమాపక శాఖ ప్రధాన కార్యాలయము

ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ.